మహిళలు వ్యాపారాలు చేసి ఆర్థికంగా పరిపుష్టని సాధించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కామారెడ్డి కలెక్టరేట్, జూలై 18 (వాయిస్ టుడే) : మహిళలు వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా పరిపుష్టిని సాదించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని రోటరీ క్లబ్ లో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు మహిళలు వ్యవసాయంతో పాటు చేపల, తేనెటీగల, పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, కూరగాయల సాగు, ఆయిల్ ఫామ్ వంటి వాటిని చేపట్టి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణా గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై.శోభ మాట్లాడుతూ అర్హత గల స్వయం సహాయక సంఘాలకు 20 లక్షల రూపాయల వరకు రుణాలు అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక క్రమ శిక్షణతో మహిళలు అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. పొదుపు రికవరీ విషయంలో నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ బ్యాంక్ ద్వారా పంట రుణాలు, బంగారం పై రుణాలు గృహ రుణాలు వ్యక్తిగత ఋణం, విద్య ఋణం, మార్టిగేజ్ రుణాలు అందిస్తున్నామని అన్నారు. గృహ రుణంపై ఫిక్సెడ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్, డిపాజిట్లపైన వడ్డీ రేట్లు అన్ని బ్యాంకులకంటే అధిక వడ్డీ రేటు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు పంట రుణంతో పాటు ప్రత్యేకంగా రూపొందించిన రైతు నేస్తం రుణాలను, నీటిలో చేపల పెంపకంపై రుణాలు అందజే స్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి సామాజిక భద్రతా పథకాలలో చేరి ఆర్థిక భరోసా పొందాలని తెలిపారు. తెలంగాణా గ్రామీణ బ్యాంక్ 427 శాఖలలో 25 వేల కోట్ల రూపాయల వ్యాపారాన్ని అధిగమించడం జరిగిందని చెప్పారు.

అనంతరం జిల్లా కలెక్టర్ స్వయం సహాయక సంఘాలకు 35 కోట్ల రూపాయల రుణాలను అందజేశారు. ఈ కార్యకమంలో రీజనల్ మేనేజర్ పురం నవీన్, డిఆర్ డిఓ సాయన్న, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్, డి.పి .ఏం. రవీందర్, గ్రామీణ బ్యాంక్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా మత్స్యశాఖ తాత్కాలిక డైరెక్టర్ల ఏర్పాటు

మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం డైరెక్టర్లు

కామారెడ్డి జిల్లా, జూలై 18 (వాయిస్ టుడే) : కామారెడ్డి జిల్లా మత్స్ శాఖ తాత్కాలిక కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డైరెక్టర్గా ఎన్నికైన దాసరి నాగరాజ్ ముదిరాజ్, మల్లెబోయిన రాజు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపంలో కామారెడ్డి జిల్లాలోని వివిధ మండల గ్రామాలకు చెందిన ముదిరాజులు సమావేశమై తమ కులం నుండి ప్రస్తుతం మత్స్యశాఖ కామారెడ్డి జిల్లా డైరెక్టర్లగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మత్స్యశాఖకు ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో ముదిరాజ్ కులం నుండి మత్స్యశాఖలో లేరని అందుకోసం జిల్లాలో మంగళవారం ముదిరాజుల సమావేశమై వారి కులస్తుల నుండి భిక్కనూరు మండలం రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన దాసరి నాగరాజ్, దోమకొండ మండలానికి చెందిన మల్లె పోయిన రాజు ముదిరాజ్లను మత్స్యశాఖ డైరెక్టర్లుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కామారెడ్డి జిల్లాలోని ముదిరాజ్ మత్స్యకారుల సమస్య లపై కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ముదిరాజులకు తెలియజేశారు.

రామక్కపేట గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

దుబ్బాక (వాయిస్ టుడే)న్యూస్ జూలై 18, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు శుక్రవారం రామక్కపేట రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులకు స్పార్క్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఉషాకిరణ్ మంగళవారం రోజున తెలిపారు. బాలికల కళాశాలలో సీఈసీ గ్రూపులో మొత్తం 22(ఎస్సీ 19,ఎస్టీ 3) ఖాళీలు ఉన్నాయని తెలిపారు శుక్రవారం ఉదయం 10 గంటలకు రామకపేట కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని ప్రిన్సిపల్ తెలుపడం జరిగింది.

మెదక్ డిపోకు చెందిన డీలక్స్ బస్సులో పూర్తిగా కోతుల మలమూత్రాలు, దుర్గంధం...

మెదక్ బ్యూరో వాయిస్ టుడే న్యూస్ :- నుండి సికింద్రాబాద్ వెళ్తున్నటువంటి మెదక్ డిపోకు చెందిన డీలక్స్ బస్సులో పూర్తిగా కోతుల మలమూత్రాలు , బస్సు పూర్తిగా అపరిశుభ్రతగా ఉన్న అలానే బస్సు కు సంబంధించిన డ్రైవర్ కండక్టర్ నిర్లక్ష్యం వలన మధ్యలోకి వెళ్లిన తర్వాత ప్రయాణికులు తీవ్ర దుర్గంధం రావడంతో బస్సు డ్రైవర్ కండక్టర్కు తెలపడంతో సుమారు పది కిలోమీటర్ల దూరం వచ్చిన తర్వాత బస్సు అపి శుభ్రం చేసినప్పటికీ దుర్వాసన రావడంతో ప్రయాణికులు తీవ్ర కోపద్రకులో అయ్యారు. మెదక్ డీలక్స్ బస్సులో ప్రజల సౌకర్యార్థం పరిశుభ్రంగా ఉంచాల్సిన ఆర్టీసీ మేనేజర్ యాజమాన్యం నిర్లక్ష్యంతో గంటపాటు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిన ఘటన మెదక్ తూప్రాన్ డీలక్స్ లో చోటు చేసుకుంది. ప్రయాణికులు ఆర్టీసీ అధికారుల మండిపడ్డారు. డబ్బులు అన్ని కరెక్ట్ గా తీసుకొని ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసానని ప్రయాణికులు మీడియాతో తెలిపారు. అనంతరం బస్సు యొక్క టికెట్ మిషన్ చెడిపోవడంతో డీలక్స్ బస్ చేగుంటలో వదిలేయడం జరిగింది. డీలక్స్ బస్సు నంబర్ TS 35z 0019 లో జరిగిన ఘటన. ప్రజలకు మరల ఘటన జరగకుండా ఆర్టీసీ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులు మీడియాతో పోయారు.

సీత్ల పండగకి హాజరై అమ్మ వార్ల ఆశీర్వాదం తీసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్

జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 18,23)వాయిస్ టుడే:జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం కె సి ఆర్ తాండాలో సీత్ల పండగకి హాజరై అమ్మ వార్ల ఆశీర్వాదం తీసుకునీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ గ్రామ ప్రజలతో మమేకమైనారు.వారితో పాటు బిజేపి మేట్పల్లి మండలం అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి,గుగ్లావత్ హనుమాండ్లు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్,మెట్ పల్లి పట్టణ బీజేవైఎం కార్యదర్శి తిరుమల్,గుంటుక నాగరాజు, బోల్లపెల్లి రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

జులై 20న పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రాల విజయవంతం చేయాలి

ఎంపీపీ కొత్త పుష్పలత

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జులై 18, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని ప్రతి పాఠశాలలో జూలై 20న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ పంపిణీ చేయనున్నట్లు దీనికి పాఠశాల, ఆశ, అంగన్వాడి, సిబ్బంది సహకరించాలని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో నులిపురుగుల నివారణ మాటలు పంపిణీ తిమ్మాపూర్, రామక్కపేట , %ాన్ఞజ% లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలు సమాజం కోసం నులిపురుగులను నిర్మూలించాలని కోరారు ప్రతి పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పరిశుభ్రమైన త్రాగే నీరు విద్యార్థులకు ఏర్పాటు చేయాలన్నారు విద్యార్థులు నులిపురుగుల వల్ల పోషక ఆహార లోపం రక్తహీనత తో తరచుగా అలసిపోతూ మానసిక శారీరక వెనుకబడతారు అన్నారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పర్యవేక్షణలో ఆల్బెండర్ మార్చారును వేయాలని సూచించారు సమావేశంలో ఎంపీడీవో భాస్కర్ శర్మ తహసిల్దార్ సలీం ఎంఈఓ ప్రభుదాస్ ఐసిడిఎస్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

60% బీసీ జనాభా ప్రకారం ఎమ్మెల్యే ఎంపీ ,సీట్లు కేటాయించాలి

చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి: ఆర్ కృష్ణయ్య

మెదక్ వాయిస్ టుడే న్యూస్ : బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మెదక్ పట్టణంలలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు వెళ్తూన్న సందర్భంగా స్టేషన్ మాసాయిపేటలో మీడియాతో మాట్లాడుతూ జనాభా ధమాషా ప్రకారం చట్టసభల్లో బీసీలకు 60 శాతం వాటా ఎమ్మెల్యేలు ఎంపీలకు ఇవ్వాల్సిందని బీసీ బిల్ పెట్టేంత వరకు పోరాటం ఆగదని మీడియాతో తెలిపారు. తొందర్లో హైదరాబాదులో భారీ ఎత్తున బీసీ సభ పెట్టేందుకు నిర్ణయించుకున్నామని మీడియాతో తెలిపారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఒక్క సీటు బీసీకి ఎమ్మెల్యే ఎంపీ సీటు రాకపోవడంపై చాలా అసంతృప్తి చెందాడు .అనంతరం రానున్న ఎలక్షన్లో మెదక్ జిల్లాలో బీసీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు కేటాయించాలని బీసీ బిల్లు పెట్టేంత వరకు ఉద్యమం ఆగదని మీడియాతో తెలిపారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన డాక్టర్స్ అశోసియెషన్ సమన్వయ కర్త డాక్టర్ కల్లూరి సంతోష్,తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు శివ గౌడ్, గడ్డం ప్రశాంత్ కుమార్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పండరి గౌడ్,బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెదక్ ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ , బీసీ రాష్ట్ర నాయకులు జర్నలిస్టు గడ్డం ప్రశాంత్ కుమార్, పైనమ్ సందీప్,జర్నలిస్టు స్వామి, శివంపేట మండల సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 24 గంటలు విద్యుత్ అందించిన పార్టీ బీఆర్ఎస్: ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై 18 (వాయిస్ టుడే) పెద్దపల్లి కాంగ్రెస్కు ఓటేస్తే రైతులకు మూడు గంటలకు కరెంటు మాత్రమే ఇస్తారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి, ఓదెల మండలం కొలనూరు, సుల్తానాబాద్ మండలం సుద్దాల క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల లో ఏర్పాటుచేసిన రైతు సమావేశంలో మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటు లేక రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని, రాత్రిపూట కరెంటుతో రైతులు మృత్యువాత పడ్డారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా నాణ్యమైన విద్యుత్తును రైతాంగానికి సరఫరా చేస్తున్నారన్నారు. టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలతో కాంగ్రెస్ అసలు నైజం బయటపడిందన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతు బంధు, రైతు బీమా లాంటి ఎన్నో పథకాలను తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మాయ మాటలు నమ్మి మోసపోతే రైతుబంధు కూడా రద్దు చేస్తారన్నారు. నాలుగువేల రూపాయల పింఛన్ ఇస్తామని ఓట్ల కోసం కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని, అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కేవలం వెయ్యి రూపాయల లోపే పింఛన్ ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 4 వేల పింఛన్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మాయ మాటలు నమ్మితే మోసపోతామని తెలంగాణ ప్రజలకు తెలుసని, రాష్ట్రంలో మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. పెద్దపల్లిలో ఎగిరేది గులాబీ జెండా మాత్రమేనని, ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదన్నారు.

శివాజీ బీడీ యాజమాన్యంతో సీఐటీయూ చర్చలు

కామారెడ్డి పట్టణం, జులై 18 (వాయిస్ టుడే) శివాజీ బీడీ కంపెనీ లో కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల ఒకటవ తేదీన లేబర్ ఆఫీసర్ కు మూడు డిమాండ్ల పైన నోటీసు ఇవ్వడం ఇవ్వడం జరిగిందని బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. కొత్తవారికి పిఎఫ్ నంబర్లు ఇవ్వాలని, పని దినాలు పెంచాలని అందరికీ పిఎఫ్ నంబర్స్ ఇవ్వాలని, తంబాకు ఆకు ను పెంచాలని ఈ డిమాండ్లపై నోటీసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ముడు డిమాండ్ల మీద లేబర్ ఆఫీసర్ ఏ ఎల్ సి గారికి ఇచ్చిన నోటీస్ మీద మంగళవారం తెలంగాణ బీడీ, సి గార్ వర్కర్స్ యూనియన్, శివాజీ బీడీ కంపెనీ ప్రతినిధులతో లేబర్ ఆఫీసర్ సమీక్షంలో చర్చలు జరిగాయి. తెలంగాణ బీడీ, సిగర్ వర్క్స్ యూనియన్ సిఐటియు పెట్టిన డిమాండ్స్ పైన చర్చ జరిగిందన్నారు. దీనిపైన శివాజీ బీడీ కంపెనీ ప్రతినిధులు ఈ డిమాండ్ల పైన యజమాన్యం తో మాట్లాడుతామని వారు సమయం కోరారని, సిఐటియు యూనియన్ గా కార్మికుల మూడు డిమాండ్లు పరిష్కారం అయ్యే విధంగా యజమాన్యం తో చర్చలు జరగాలని శివాజీ బీడీ ప్రతినిధులకు చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఈ చర్చలు ఉండాలని తిరిగి ఈనెల 24న సోమవారం లేబర్ ఆఫీసర్ సమక్షంలో తేదీని చర్చలకు ఇవ్వడం జరిగిందన్నారు. కే చంద్రశేఖర్ బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు, కర్రోళ్ల సత్యం బీడీ యూనియన్ కోశాధికారి, సిఐటియు నాయకులు అరుణ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.ం

తేలుతున్న కంకర.. గోతులమయంగా రహదారులు గుంతల్లో నిలుస్తున్న నీరు..

ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్.. పట్టించుకోని అధికారులు

కామారెడ్డి/ జుక్కల్ జులై 18 (వాయిస్ టుడే) : ఫుల్ కేజీవీల్ చక్రాలతో రోడ్లన్నీ దుమ్ములేస్తున్నాయి. ఒక ట్రాక్టర్ వెనుక మరొకటి వెళుతుండడంతో రోడ్లపై ఏకంగా చిన్నాపాటి కాలువల్లా గోతులు ఏర్పడుతున్నాయి. వాటిపై వెళుతున్న వాహనదారులు అదుపుతప్పి పడుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ఫుల్ కేజీవీల్ చక్రాలతో వాహనాలను నడపవద్దని ప్రభుత్వం నిబంధనలు విధించినప్పటికీ పట్టించుకోకుండానే తమ ఇష్టారాజ్యంగా కొంతమంది ట్రాక్టర్ యజమానులు నడుపుతున్నారు. దీంతో గ్రామీణ రోడ్ల పరిస్థితి దయనీయంగా తయారవుతోంది. అదే రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారుల ప్రాణాల మీదకు వస్తోంది. మండలంలోని సిద్దాపూర్ నుంచి చిల్లర్గి, పారేడ్పల్లి, కాటేపల్లి, పెద్ద కొడబగాల్ మండల వరకు గల గ్రామీణ రోడ్లపై అధికంగా ఫుల్ కేజీవీల్ చక్రాలున్న వాహనాలను యథేచ్ఛగా నడుపుతున్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారులైనా, పిట్లం-బాన్సువాడ ఫుల్ కేజీవీల్ చక్రాల వాహనాలు నిత్యం తిరుగుతున్నాయి.

దీంతో రోడ్లపై గీతలు పడుతూ కోసుకుపోతున్నాయి. రోడ్లపై కంకర తేలి గోతులు పడుతున్నాయి. గోతులలో వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో గుంతల్లోని లోతు తెలియకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లపై రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని తీవ్రభయాందోళన చెందుతున్నారు. అయినా సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో ట్రాక్టర్ల యజమాన్యాలు, డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పరికరాలు పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

- మండల ట్రాన్స్ కో ఏఈ బుజ్జి బాబు

కామారెడ్డి / జుక్కల్ జూలై 18 (వాయిస్ టుడే) : గత రెండు రోజులు మోస్తారు వర్షాలు కురుస్తున్న వర్షాల, గాలులు, వల్ల రైతులకు సంబంధించిన కరెంట్ మోటార్లు మునిగి వుంటాయని పట్టణ ట్రాన్స్కో ఏఈ. బుజ్జి బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టర్స్, డబ్బాలు తడిసివుంటాయాని, సర్వీసెస్ తీగలు తెగిపోయి ఉంటాయని పేర్కొన్నారు స్తంబాలు పడిపోవచ్చు, తీగలు తెగిపోతే వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయ వద్దనిఆయన సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇంటికి సంబందించిన సర్వీస్ వైర్లని కాని, వాటితో వ్రే లాడే ఇనుప తీగలను, కరెంట్ స్తంభాలను ఇనుప స్తంభాలను , లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ ముట్టుకొనే ప్రయత్నం చేయవద్దన్నారు. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్త వాహనాలలో వెళ్ళేటప్పుడు జాగ్రత్త అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకండి విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏమై నా విద్యుత్ సమస్యలు వుంటే, తీగలు తెగి ఉన్న,స్తంభాలు పడిపోయిన వెంటనే స్థానిక విద్యుత్తు సిబ్బంది, సబ్ స్టేషన్స్ కు కానీ, 919440814156 ఈ నెంబర్ కు ఫోన్ చేసి తనకు సమాచారం అందించాలని మండల ట్రాన్స్ కో ఏ. ఈ బుజ్జి బాబు తెలిపారు.

అశ్వాపురం సీఐ శ్రీనివాస్ బదిలీ

అశ్వాపురం, జులై 18. (వాయిస్ టుడే న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం సిఐ గా పని చేస్తున్న చెన్నూరి శ్రీనివాస్ సాధారణ బదిలీలో భాగంగా హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. అశ్వాపురం నూతన సిఐగా ములుగు జిల్లాలో పనిచేస్తున్న రవీందర్ ను అశ్వాపురం సిఐగా నియమితులయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అశ్వాపురం జులై 18 (వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారి మొండికుంట అటవీ ప్రాంతంలో మంగళవారం మణుగూరు పట్టణానికి చెందిన డేగల రాము ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తీవ్రగాయాలు అయినట్లు సమాచారం. గాయపడిన వ్యక్తిని హుటాహుటిన 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.